కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ చిదంబరేశ్వర స్తోత్రం


శ్రీరస్తు

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ చిదంబరేశ్వర స్తోత్రమ్ - భావార్థముతో -

01. కృపాసముద్రం సుముఖం త్రినేత్రం
జటాధరం పార్వతీవామభాగమ్।
సదాశివం రుద్రమనంతరూపం
చిదంబరేశం హృది భావయామి॥

దయాసముద్రుడు, సుందరమైన ముఖంపై త్రినేత్రములు కలిగినవాడు, జటాధరుడు, పార్వతీదేవిని వామభాగమున నిల్పుకున్నవాడు, ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండేవాడు, కొన్ని సమయాలలో హద్దులులేని కోపముతో ఉండేవాడు అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

02. వాచామతీతం ఫణిభూషణాంగం
గణేశతాతం ధనదస్య మిత్రమ్।
కందర్పనాశం కమలోత్పలాక్షం
చిదంబరేశం హృది భావయామి॥

వర్ణణాతీతుడు, సర్పాలంకృతుడు, గణేశునికి తండ్రి, కుబేరునికి మిత్రుడు, అహంకారమును అణిచివేసేవాడు, పద్మములవంటి నేత్రములు కలవాడు అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

03. రమేశవంద్యం రజతాద్రినాథం
శ్రీవామదేవం భవదుఃఖనాశమ్।

రక్షాకరం రాక్షసపీడితానాం
చిదంబరేశం హృది భావయామి॥

విష్ణు భగవానునిచే స్తుతించబడువాడు, రజత పర్వతాధీశుడు, ప్రాణుల కర్మలకు ఫలితముల నొసంగువాడు, సకల దుఃఖములను నిర్మూలించువాడు, రాక్షసులచే బాధింప బడువారిని రక్షించువాడు అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

– – – === – – –

04. దేవాదిదేవం జగదేకనాథం
దేవేశవంద్యం శశిఖండచూడమ్।
గౌరీసమేతం కృతవిఘ్నదక్షం
చిదంబరేశం హృది భావయామి॥

దేవాధిదేవుడు, జగన్నాథుడు, ఇంద్రాదులచే స్తుతించబడువాడు, చంద్రరేఖను ధరించువాడు, గౌరీ సమేతుడు, దక్ష యజ్ఞమును ధ్వంసము చేసినవాడు అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

– – – === – – –

05. వేదాంతవేద్యం సురవైరివిఘ్నం
శుభప్రదం భక్తిమదంతరాణామ్।
కాలాంతకం శ్రీకరుణాకటాక్షం
చిదంబరేశం హృది భావయామి॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

వేదస్వరూపుడు, సురవైరులను సంహరించువాడు, భక్తులను కరుణించువాడు, కాలుని సంహరించినవాడు, దయాపూర్ణ దృష్టి కలవాడు అయిన శ్రీ చిదంబరేశ్వరునికి హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

06. హేమాద్రిచాపం త్రిగుణాత్మభావం
గుహాత్మజం వ్యాఘ్రపురీశమాద్యమ్।
శ్మశానవాసం వృషవాహనస్థం
చిదంబరేశం హృది భావయామి॥

స్వర్ణ శిఖరమును ధనస్సుగా ధరించినవాడు, త్రిగుణ స్వరూపుడు, షణ్ముఖునకు తండ్రి, శ్మశాన నివాసి అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్క రిస్తున్నాను.

- - - === - - -

07. ఆద్యన్తశూన్యం త్రిపురారిమీశం
నందీశముఖ్యస్తుతవైభవాఢ్యమ్।
సమస్తదేవైః పరిపూజితాంఘ్రిం
చిదంబరేశం హృది భావయామి॥

ఆది అంతములు లేనివాడు, త్రిపురారి అయిన ప్రభువు, నందీశ్వరునిచే అర్చింప బడువాడు, దేవతలచే ఎల్లప్పుడు స్తుతించబడు వాడు, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

08. తమేవ భాన్తం హ్యనుభాతిసర్వ-
-మనేకరూపం పరమార్థమేకమ్।

పినాకపాణిం భవనాశహేతుం
చిదంబరేశం హృది భావయామి॥

ఎల్లప్పుడు అంతర్ముఖుడై ఉండువాడు, అన్ని అనుభూతుల స్వరూపుడు, అనేక రూపములు కలవాడు, సత్య స్వరూపుడు అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

09. విశ్వేశ్వరం నిత్యమనంతమాద్యం
త్రిలోచనం చంద్రకలావతంసమ్।
పతిం పశూనాం హృది సన్నివిష్టం
చిదంబరేశం హృది భావయామి॥

చరాచర జగత్తునకు నాధుడు, అచల స్వరూపుడు, త్రినేత్రుడు, చంద్రశేఖరుడు, సర్వ జీవుల బుద్ధిలో వసించువాడు, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

10. విశ్వాధికం విష్ణుముఖైరుపాస్యం
త్రిలోచనం పంచముఖం ప్రసన్నమ్।
ఉమాపతిం పాపహరం ప్రశాంతం
చిదంబరేశం హృది భావయామి॥

ఈ విశాల విశ్వానికి అతీతుడు, విష్ణు స్వరూపుడు, త్రినేత్రుడు, పంచముఖుడు, ఉమా నాధుడు, ప్రాణుల అన్ని పాపములను తొలగించి ప్రశాంతముగా ఉంచువాడు, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

11. కర్పూరగాత్రం కమనీయనేత్రం
కంసారిమిత్రం కమలేందువక్త్రమ్।
కందర్పగాత్రం కమలేశమిత్రం
చిదంబరేశం హృది భావయామి॥

కర్పూరమువలే జ్వలించు దేహము కలవాడు, సుందరమైన నేత్రములు కలవాడు, కంసారి మిత్రుడు, పద్మము - చంద్రుని పోలిన ముఖ వర్చస్సు కలిగినవాడు, బ్రహ్మదేవుని మిత్రుడు, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

12. విశాలనేత్రం పరిపూర్ణగాత్రం
గౌరీకలత్రం హరిదంబరేశమ్।
కుబేరమిత్రం జగతః పవిత్రం
చిదంబరేశం హృది భావయామి॥

విశాలమైన నేత్రములు కలవాడు, పూర్ణ శరీరుడు, గౌరీపతి, విష్ణువుచే ఆరాధింపబడువాడు, కుబేరునికి మిత్రుడు, ఈ జగత్తును పవిత్రము చేయువాడు, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

13. కళ్యాణమూర్తిం కనకాద్రిచాపం
కాంతాసమాక్రాంత నిజార్ధదేహమ్।
కపర్దినం కామరిపుం పురారిం
చిదంబరేశం హృది భావయామి॥

కళ్యాణ మూర్తి, స్వర్ణ శిఖరమును ధనుస్సుగా ధరించినవాడు, అర్ధనారీశ్వరుడు, ముడి వేయబడిన జట కలవాడు, మన్మధుని భస్మము చేసినవాడు, త్రిపురములను కూల్చినవాడు, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

14. కల్పాంతకాలాహిత చండనృత్తం
సమస్తవేదాంత వచోనిగూఢమ్।
అయుగ్మనేత్రం గిరిజాసహాయం
చిదంబరేశం హృది భావయామి॥

యుగాంతములో తాండవ నృత్యమును చేయువాడు, జ్ఞానుల దృష్టికి సైతము అందని వాడు, బేసి సంఖ్య నేత్రములు కలవాడు, గిరిజా దేవికి ఎల్లప్పుడు సహాయకుడు, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

15. దిగంబరం శంఖసితాల్పహాసం
కపాలినం శూలినమప్రమేయమ్।
నాగాత్మజావక్త్ర పయోజసూర్యం
చిదంబరేశం హృది భావయామి॥

దిక్కులను వస్త్రముగా ధరించువాడు, శంఖధ్వని వంటి నవ్వు కలవాడు, చేత కపాల పాత్రను ధరించినవాడు, త్రిశూలధారి, వర్ణనాతీతుడు అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

- - - === - - -

16. సదాశివం సత్పురుషైరనేకైః
సదార్చితం సామశిరస్సుగీతమ్।
వైయ్యాఘ్రచర్మాంబర ముగ్రమీశం
చిదంబరేశం హృది భావయామి॥

సదా శాంత స్వరూపుడు, సద్గుణులచే ఆరాధింప బడువాడు, సామవేద ప్రియుడు, మృగ చర్మధారి, అయిన శ్రీ చిదంబరేశ్వరునికి నా హృదయములో నమస్కరిస్తున్నాను.

– – – === – – –


17. చిదంబరస్య స్తవనం పఠేద్యః
ప్రదోషకాలేషు పుమాన్ స ధన్యః।
భోగానశేషాననుభూయ భూయః
సాయుజ్యమప్యేతి చిదంబరస్య॥


ప్రదోష (సాయంత్ర సంధ్య) కాలములో ఈ చిదంబరేశ్వరుని స్తోత్రాన్ని నిత్యం పఠించువారు ఈ లోకంలో అన్ని కోరికలను సాధించుకుని, అనంతరం చిదంబ రేశ్వరునిలో ఐక్యం కావడం తథ్యం.

– – – === – – –

– – ఇతి " శ్రీ చిదంబర స్తోత్రమ్ " సంపూర్ణమ్ – –

– – – === – – –





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)